E69 NEWS

తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: HYDERABAD,JANGAON సంపుటి :01 సంచిక :155 శనివారం 07 నవంబర్ 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 04 వెల :05/-

కాంగ్రెస్‌లో వర్గపోరు

అధిష్టానం వద్దకు పంచాయితీ!



గాంధీ భవన్‌కు దుమ్మా కొట్టిన మంత్రి

ఎమ్మెల్యే భేటీని రద్దు చేసిన మహేశ్ గౌడ్

నేతల తీరుపై పీసీసీ చీఫ్ ఆగ్రహం

సంగారెడ్డి డీసీసీ నియామకంతో వివాదం

ఢిల్లీలో మంత్రి, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం

బెదిరింపులకు పాల్పడ్డారని ఎమ్మెల్యే వర్గం ఆరోపణ

2 లో

పెట్టుబడుల వేటలో చంద్రబాబు..

ఏపీకి భారీ పరిశ్రమలు!

విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌పై సమీక్ష

కొత్త పెట్టుబడి ప్రతిపాదనల పరిశీలన

పరిశ్రమలకు వేగంగా అనుమతులు

సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ప్రత్యేక దృష్టి

పెట్టుబడుల అమలులో సమస్యల పరిష్కారం

విద్యుత్, నీరు, రహదారుల కల్పనపై ఫోకస్

ఒప్పందాలు క్షేత్రస్థాయిలో అమలుకావాలి

యువతకు ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యం



2 లో

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొంతమంది మంత్రులు ప్రత్యక్షంగా, మరికొంతమంది వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న 'వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్'పై ప్రధానంగా చర్చించారు. ఈ భేటీకి మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, టీజీ భరత్, వాసంశెట్టి సుభాష్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

నగరవాసులకు

సర్కార్ దీపావళి గిఫ్ట్

మెట్రో-ఆర్టీసీ పాస్‌లపై భారీ తగ్గింపు

రూ.8,500 పాస్.. ఇక రూ.4 వేలే!

ప్రయాణికులకు నెలకు రూ.4,500 ఆదా

రోజువారీ పాస్‌పై రూ.125 తగ్గింపు

నవంబర్ 8 నుంచి కొత్త ధరలు

ఉద్యోగులు, విద్యార్థులకు భారీ ఊరట

ప్రజా రవాణాకు సర్కార్ ప్రోత్సాహం

2 లో

ఎన్నికల పోలింగ్‌పై ఈసీ ప్రకటన!

అక్రమ భవనాలపై చర్యలకు డిమాండ్

వందలాది అక్రమ నిర్మాణాలంటూ ఆరోపణ

హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన

మీడియాకు బెదిరింపులపై ఆగ్రహం

సమగ్ర సర్వేకు కవిత డిమాండ్

కేంద్రం సాయం చేయలేదని ఆరోపణ

సాగునీరు, విద్యుత్ సమస్యలపై నిలదీత



న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): కొన్ని ప్రాంతాలు హింసాత్మక ఘటనలు మినహాయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 5న అంటే గురువారం రోజు నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికలకు సంబంధించిన తుది పోలింగ్ శాతాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా సగటున 70.72 శాతం పోలింగ్ నమోదైనట్లు ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లా అత్యధిక పోలింగ్‌తో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇక్కడ 82.51 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 62.01 శాతం పోలింగ్ నమోదైంది. ఈ రెండు జిల్లాల మధ్య పోలింగ్ శాతంలో గణనీయమైన వ్యత్యాసం కనిపించింది.

2 లో

ఇది అతివృష్టి కాదు..

రేవంత్ వృష్టి!

నదుల్లో నీళ్లున్నా పొలాలకు అందడం లేదు

దేవాదులలో 18 టీఎంసీలకే పరిమితం

కల్వకుర్తి మోటార్లు నడపడంలో వైఫల్యం

చంద్రబాబు నీటిని ఒడిసిపట్టుకున్నారు

పంటల బీమా అమలులో కాంగ్రెస్ విఫలం

25 లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు

అసెంబ్లీలో ఆధారాలతో ఎండగడతాం

2 లో

పాల ముసుగులో విషం..

హైదరాబాద్‌కు కల్తీ సరఫరా!

పోచారంలో కల్తీ పాల కేంద్రం

ఇంట్లోనే అక్రమ పాల తయారీ

ఎస్ఓటీ పోలీసుల మెరుపు దాడి

100 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం

హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో కల్తీ

35 పాలపొడి ప్యాకెట్లు పట్టివేత

2 లో

కుటుంబానికి బీమా

ఇంటింటికీ భరోసా!



- ఈ నెల 19న ఇందిరమ్మ బీమా ప్రారంభం!
- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భరోసా
- సిద్దిపేట వేదికగా పథకానికి శ్రీకారం
- 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ
- ఇంటింటికీ వెళ్లనున్న ఇందిరమ్మ కమిటీలు
- రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణీ
- కొడంగల్‌లో మెగా రైతు మేళా
- కరవుపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు
- కాళేశ్వరం, ఎల్‌నినోపై సభలో చర్చలు

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): తెలంగాణలో మరో కొత్త పథకం ప్రారంభించడానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 19న దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ తర్వాత పథకంపై కీలక ప్రకటన చేశారు. ఈ నెల 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి ఆ రోజు నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ మొదలవుతుందన్నారు.

మిగతాది 2 లో..

ఢిల్లీలో గాలి కాదు.. విషం!

ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు ఆందోళన

రోజూ 30 సిగరెట్లు తాగినంత ప్రమాదం

వాహనాల కాలుష్యంపై సీజేఐ ఆగ్రహం

ప్రజా రవాణా మెరుగుపర్చాలని సూచన

పంట వ్యర్థాల దహనంపై కీలక సూచనలు

దీపావళి కాలుష్యంతో పేదలకు ఇబ్బందులు

ఢిల్లీలో 400కు చేరిన ఏక్యూఐ



2 లో

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): దేశ రాజధాని ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరడంతో సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఢిల్లీలో రోజూ గాలి పీల్చడం 30 సిగరెట్లు తాగడంతో సమానమని అమికస్ క్యూరీ అపరాజితా సింగ్ కోర్టుకు తెలిపారు. కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వివరించారు.

ఢిల్లీ రహదారులపై వాహనాలు బంపర్ టు బంపర్‌గా నడుస్తున్నాయని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.

సోనియా ఓటు..

మళ్లీ రచ్చ!



2 లో

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు చేర్చారనే వివాదంలో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో అదనపు ఆధారాలు, పత్రాలను సమర్పించేందుకు ఫిర్యాదుదారుడికి కోర్టు అనుమతినిచ్చింది.

బెంగళూరులో

కుటుంబ పరమేధం

భార్య కుటుంబంపై కక్ష పెంచుకున్న భర్త

వారం రోజుల్లో ఏడుగురి హత్య

రోకలిబండతో దాడి చేసి హతమార్చిన నిందితుడు

మృతదేహాలను వేర్వేరు ప్రాంతాల్లో పడేసినట్లు అనుమానం

రక్తపు మరకలు తుడిచేందుకు రసాయనాల వినియోగం

పోలీసుల విచారణలో నేరం అంగీకారం

ఒక మృతదేహం స్వాధీనం.. ఆరు కోసం గాలింపు



2 లో

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): బెంగళూరులోని రాజాజీనగర్‌లో అత్యంత ఘాతుకమైన, దారుణమైన ఉదంతం వెలుగు చూసింది. కుటుంబ కలహాల నేపథ్యంతో కక్ష పెంచుకున్న ఓ క్యాబ్ డ్రైవర్, ఏకంగా తన భార్య కుటుంబానికి చెందిన ఏడుగురిని వారం రోజుల వ్యవధిలో నరికి చంపిన ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. పోలీసుల కథనం మేరకు.. బెంగళూరు రాజాజీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాష్యం సర్కిల్ సమీపంలోని 59వ క్రాస్‌లో ఉన్న నివాస ప్రాంతంలో ఈ ఘోరం చోటుచేసుకుంది. నిందితుడిని 53 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ ఇందుశేఖర్‌గా పోలీసులు గుర్తించారు. ఇందుశేఖర్‌కు సుమారు 20 ఏళ్ల క్రితం సునీత అనే మహిళతో వివాహమైంది.

మావోయిస్టుల ఆయుధ

డంప్ గుట్టురట్టు!



అడవిలో 711 గ్రెనేడ్ షెల్స్ స్వాధీనం

బీజాపూర్‌లో భద్రతా బలగాల భారీ ఆపరేషన్

సంయుక్త సెర్చ్‌లో బయటపడ్డ డంప్

కర్రెగుట్టల వైపు వెళ్లొద్దని హెచ్చరిక

ఐఈడీలు ఉండొచ్చని పోలీసుల అనుమానం

త్వరలో డీమైనింగ్ ఆపరేషన్

మావోయిస్టుల కంచుకోటలో కలకలం

2 లో

సోనియా ఓటు.. మళ్లీ రచ్చ!

మొదటి పేజీ తరువాయి

అనంతరం తదుపరి విచారణను నవంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది.

పిటిషనర్ ఆరోపణ..

వికాస్ త్రిపాఠి అనే ఫిర్యాదుదారుడు కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ, 1983లో సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందారని, అయితే అంతకంటే ముందే (1980 ఓటరు జాబితాలో) న్యూఢిల్లీ నియోజకవర్గం పరిధిలో ఆమె పేరు నమోదు అయిందని పేర్కొన్నారు. తప్పుడు పత్రాల ఆధారంగానే ఈ పేరు చేర్చారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు.

సోనియా గాంధీ వాదన..

ఈ ఆరోపణలను సోనియా గాంధీ తీవ్రంగా ఖండించారు. పిటిషన్ రాజకీయ ప్రేరేపితమైనదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని ఆమె తరపు న్యాయవాదులు వాదించారు. ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగానే ఈ ఫిర్యాదు చేశారని తెలిపారు. గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఈ ఫిర్యాదును తిరస్కరించగా, పిటిషనర్ రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. మెజిస్ట్రేట్ ఉత్తర్వుల్లో చట్టపరమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ సెషన్స్ కోర్టు ఆ నిర్ణయాన్ని రద్దు చేసి, కేసును తిరిగి తాజాగా విచారించాలని మేజిస్ట్రేట్ కోర్టుకు పంపింది. ప్రస్తుతం కోర్టు ఫిర్యాదుదారునికి తన వాదనను బలోపేతం చేసేందుకు అదనపు పత్రాలను సమర్పించే అవకాశాన్ని ఇవ్వడంతో, నవంబర్ 18న జరగబోయే తదుపరి విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది.

కాంగ్రెస్‌లో వర్గపోరు.. అధిష్టానం వద్దకు పంచాయితీ!



న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వర్గపోరు మరోసారి వెలుగుచూసింది. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుల మధ్య రేగిన వివాదం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్.. ఇద్దరి వ్యవహార శైలిపై కాంగ్రెస్ అధిష్టానానికి సమగ్ర నివేదికను పంపేందుకు సిద్ధమవుతున్నారు.

గాంధీ భవన్‌కు పిలిచినా దుమ్మా.. పీసీసీ చీఫ్ ఆగ్రహం

అయితే, ఇద్దరు నేతల మధ్య జరిగిన ఢిల్లీ పంచాయతీ వివాదం పార్టీ ప్రతిష్టను దిగజార్చేలా మారడంతో, వివరణ ఇచ్చేందుకు గాంధీ భవన్‌కు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఇద్దరినీ ఆదేశించారు. నిన్న ఉదయం మంత్రితో, మధ్యాహ్నం ఎమ్మెల్యేతో విడివిడిగా మాట్లాడేందుకు పీసీసీ చీఫ్ గాంధీ భవన్‌కు చేరుకున్నారు. అయితే, ముందుగా సమావేశానికి వస్తానని చెప్పిన మంత్రి దామోదర రాజనర్సింహ చివరి నిమిషంలో రావడం లేదని సమాచారం ఇచ్చి దుమ్మా కొట్టారు. మంత్రి రాకపోవడంతో అసహనానికి గురైన మహేశ్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు భేటీని కూడా రద్దు చేసుకుని గాంధీ భవన్ నుంచి వెనుదిరిగారు. క్రమశిక్షణతో ఉండాల్సిన ప్రజాప్రతినిధులు, పార్టీ పిలుపును సైతం ఖాతరు చేయకపోవడంపై పీసీసీ చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఢిల్లీలో జరిగిన పంచాయితీ, అనంతరం గాంధీ భవన్‌లో విచారణకు హాజరుకాకపోవడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పూర్తి నివేదికను సిద్ధం చేస్తున్నారు. ఇద్దరి ప్రవర్తనపై సమగ్ర సమాచారంతో కూడిన నివేదికను ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టానానికి పంపించనున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి.

నిప్పురాజేసిన సంగారెడ్డి డీసీసీ వివాదం..?


కాగా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు స్వస్థలం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్. ఈ క్రమంలో ఇటీవల సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి నియామకంలో లక్ష్మీకాంతారావు తన వర్గానికి చెందిన నేతకు మద్దతు తెలిపారని, పక్క జిల్లా ఎమ్మెల్యే అయి ఉండి తన జిల్లా రాజకీయాల్లో జోక్యం చేసుకున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలిసింది. ఇటీవల ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్ వేదికగా కాంగ్రెస్ చేపట్టిన 'చలో ఢిల్లీ' ర్యాలీ సందర్భంగా అక్కడి ఓ ప్రముఖ హోటల్‌లో మంత్రి దామోదర రాజనర్సింహను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పలకరించగా.. ఆ సమయంలో మంత్రి తీవ్ర పదజాలంతో దూషించడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని ఎమ్మెల్యే వర్గం ఆరోపించింది. ఈ రచ్చతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి వార్త పత్రికలు, సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే.

మావోయిస్టుల ఆయుధ డంప్ గుట్టురట్టు!

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): నక్సల్స్ ఏరివేత చర్యల్లో భాగంగా బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మరో భారీ విజయం సాధించాయి. ఉమ్మడి సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా అడవిలో మావోయిస్టులు దాచి ఉంచిన 711 బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్ షెల్స్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంత భారీ సంఖ్యలో పేలుడు పదార్థాలు లభించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. నవంబర్ 5న అర్ధరాత్రి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు బీజీపూర్ జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ 196వ బెటాలియన్, 204 కోబ్రా బెటాలియన్ సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఈ మేరకు ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడపాలా గ్రామంలోని భద్రతా బలగాల ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ సమీప అడవుల్లో ఈ ఆపరేషన్ చేపట్టారు. తాడపాలా క్యాంపునకు నార్త్ వెస్ట్ దిశలో సుమారు 1.5 కి.మీ దూరంలో ఉన్న కేజీ హిల్స్ అడవిలో దాచి ఉంచిన 711 బీజీఎల్ షెల్స్‌ను బలగాలు గుర్తించాయి. అన్ని పేలుడు పదార్థాలను నిర్ణీత భద్రతా ప్రమాణాలు, మార్గదర్శకాలను పాటిస్తూ భద్రతా బలగాలు సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.

కర్రెగుట్ట కొండల వైపు వెళ్లవద్దని హెచ్చరిక.. : అయితే, ఈ భారీ పేలుడు పదార్థాల గుర్తింపు నేపథ్యంలో పోలీసులు స్థానిక గ్రామీణ ప్రజలు, సాధారణ ప్రజలను కర్రెగుట్ట, చుట్టుపక్కల కొండ ప్రాంతాలకు ప్రస్తుతానికి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంతంలో ఇంకా భారీగా మందుపాతరలు, ఇతర పేలుడు పదార్థాలు దాచి ఉంచే అవకాశం ఉందని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. డంప్ లభ్యమైన ప్రాంతాన్ని సురక్షితంగా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా త్వరలోనే డీ మైనింగ్ ఆపరేషన్‌ను చేపట్టనున్నారు. కాగా, ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్ట కొండలు గతంలో మావోయిస్టు సంస్థల అగ్రనేతలకు సురక్షిత ప్రాంతాలుగా ఉండేవి. గత ఏడాది ఏప్రిల్-మే నెలల్లో ఇదే ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు 21 రోజుల పాటు విస్తృత ఆపరేషన్ నిర్వహించగా, కనీసం 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా ఒకేసారి 711 బీజీఎల్ షెల్స్ లభించడం అనేది ఆ ప్రాంతంలో మావోయిస్టుల పేలుడు పదార్థాల గుట్టును రట్టు చేయడంలో ఓ భారీ విజయంగా భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

పాల ముసుగులో విషం.. హైదరాబాద్‌కు కల్తీ సరఫరా!



న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): రంగారెడ్డి జిల్లాలో కల్తీ పాల తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ కేంద్రంలో తయారైన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కల్తీ పాలు, హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్పూర్ పాలపొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

పోచారం గ్రామానికి చెందిన అండే శ్రీశైలం (43) పాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలలో హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్పూర్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అండే శ్రీశైలం ఇంట్లో దాడులు చేయగా.. అసలు విషయం బయటపడింది. దాడుల సందర్భంగా పోలీసులు 100 లీటర్ల కల్తీ పాలు, ఒక లీటరు హైడ్రోజన్ పెరాక్సైడ్, ఒక్కో కిలో బరువున్న 35 ధోల్పూర్ పాలపొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి శ్రీశైలాన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ కల్తీ పాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. శ్రీశైలంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

బెంగళూరులో కుటుంబ నరమేధం

మొదటి పేజీ తరువాయి

అయితే, భార్య తరచూ పుట్టింటికి వెళ్తుండటంపై వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. కుటుంబ సభ్యులు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ తీవ్రమైన విభేదాలు కొనసాగాయి. గొడవల సమయంలో భార్య సునీతకు ఆమె తల్లి, సోదరులు మద్దతుగా నిలవడంతో వారిపై శేఖర్ తీవ్ర ఆగ్రహం పెంచుకున్నాడు. ఎలాగైనా భార్య కుటుంబ మొత్తాన్ని మట్టుబెట్టాలని ప్లాన్ వేశాడు.

వారం రోజుల వ్యవధిలో ఏడు మర్డర్లు..

ఇందు శేఖర్ తన ప్లాన్‌లో భాగంగా మొదటగా తన భార్య సునీతను రోకలిబండ తో బాది హత్య చేశాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని గుడ్డలో చుట్టి చిక్కబళ్లాపూర్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన నంది హిల్స్ సమీపంలో పడేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, భార్య ట్రిప్‌కు వెళ్లిందని పొరుగువారికి నమ్మబలికాడు. మరుసటి రోజు తన బావమరుదులైన శివకుమార్, శంకర్‌లను పార్టీ పేరుతో ఇంటికి పిలిపించి అదే రోకలిబండతో దాడి చేసి హత్య చేశాడు. ఆ తర్వాత బావమరుదుల భార్యలు దివ్య, నళిని, అత్త రూపవతి, అలాగే శివకుమార్ కుమారుడు పునీత్ (7)ను కూడా దారుణంగా అంతమొందించాడు. ఇల మొత్తంగా భార్య సునీత, అత్త రూపవతి, బావమరుదులు శివకుమార్, శంకర్, వారి భార్యలు దివ్య, నళిని, ఏడేళ్ల మేనల్లుడు పునీత్ సహా ఏడుగురిని హత్య చేసినట్లుగా తెలుస్తోంది.

సాక్ష్యాల మాయం.. నిజం వెలుగులోకి

అందరిని హత్య చేశాక ఇంటి గోడలు, నేలపై పడిన రక్తపు మరకలను వదిలించడానికి శేఖర్ రసాయనాలను (ఎష్టవఎఋఖ్రీం) ఉపయోగించి శుభ్రం చేశాడు. కాగా, నళిని ఆచూకీ కానరాకపోవడంతో ఆమె తల్లి శ్రీరాంపుర పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు మిస్సింగ్ వివరాలను పరిశీలించి, సంభాషణలు, ప్రవర్తన ఆధారంగా ఇందుశేఖర్‌ను 2 రోజుల క్రితం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా ఆ ఏడు హత్యలకు తానే చేసినట్లుగా నిందితుడు అంగీకరించాడని పోలీసులు వెల్లడించారు. ఆ హత్యలకు ఉపయోగించిన రోకలిబండతో పాటు మృతదేహాలను తరలించడానికి వాడిన కారును స్వాధీనం చేసుకున్నారు. శేఖర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా నంది హిల్స్ పరిసర ప్రాంతాల్లో మృతదేహాల కోసం గాలింపు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహాన్ని స్వాధీనం చేసుకోగా, మిగిలిన ఆరు మృతదేహాల కోసం ముమ్మరంగా వెతుకుతున్నారు. ఈ దారుణంలో నిందితుడితో పాటు కుటుంబానికి చెందిన మరొకరి ప్రమేయం ఉందేమో అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నగరవాసులకు సర్కార్ దీపావళి గిఫ్ట్

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, ప్రజా రవాణాను మరింత ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

భారీగా తగ్గిన పాస్ ధరలు ఇలా..

ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ ఉమ్మడి పాస్ ధరను ఏకంగా రూ.4 వేలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ రూ.4 వేలలో రూ.3 వేలు మెట్రో ప్రయాణానికి, రూ.వెయ్యి ఆర్టీసీకి కేటాయించారు. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్టంగా 50 రౌండ్ ట్రిప్పులు ప్రయాణించవచ్చు. దీందతో ప్రయాణికులకు నెలకు రూ.4,500 ఆదా కానుంది. ప్రస్తుతం రూ.400గా ఉన్న రోజువారీ పాస్ ధరను రూ.275కు తగ్గించారు. ఇందులో రూ.200 మెట్రోకు, రూ.75 ఆర్టీసీకి చెందుతాయి. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలు చేసే అవకాశం ఉంటుంది. దీని ద్వారా ప్రయాణికులకు ప్రతిరోజు రూ.125 ఆదా అవుతుంది.

నవంబర్ 8 నుంచి అమలు..

ఈ సవరించిన కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అందుబాటులోకి వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక లబ్ధికి పెద్దపీట వేస్తూ తీసుకున్న ఈ నిర్ణయానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని మెట్రో, ఆర్టీసీ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయం హైదరాబాద్ నగరంలో రోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది.

ఎన్నికల పోలింగ్‌పై ఈసీ ప్రకటన!

మొదటి పేజీ తరువాయి

జిల్లాల వారీగా పోలింగ్ వివరాలను పరిశీలిస్తే.. శ్రీకాకుళంలో 65.51 శాతం, పార్వతీపురం మన్యంలో 67.13 శాతం, విజయనగరంలో 76.21 శాతం, విశాఖపట్నంలో 82.51 శాతం, అనకాపల్లిలో 75.58 శాతం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 62.01 శాతం, పోలవరంలో 65.48 శాతం పోలింగ్ నమోదైంది. అదేవిధంగా కాకినాడలో 68.94 శాతం, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమలో 66.33 శాతం, తూర్పు గోదావరిలో 71.56 శాతం, పశ్చిమ గోదావరిలో 69.73 శాతం, ఏలూరులో 75.52 శాతం, కృష్ణా జిల్లాలో 73.21 శాతం, ఎన్టీఆర్ జిల్లాలో 75.53 శాతం ఓటింగ్ నమోదైంది.

ఇక, గుంటూరులో 73.12 శాతం, పల్నాడులో 70.93 శాతం, బాపట్లలో 67.47 శాతం, ప్రకాశంలో 68.53 శాతం, మార్కాపురంలో 67.69 శాతం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో 70.62 శాతం పోలింగ్ నమోదైంది. తిరుపతిలో 68.67 శాతం, చిత్తూరులో 76.30 శాతం, అన్నమయ్య జిల్లాలో 69.19 శాతం, వైఎస్సార్ కడప జిల్లాలో 71.78 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు.. రాయలసీమలోని ఇతర జిల్లాల విషయానికొస్తే.. అనంతపురంలో 64.38 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 73.71 శాతం, కర్నూలులో 68.29 శాతం, నంద్యాలలో 74.27 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా చూస్తే.. విశాఖపట్నం, విజయనగరం, చిత్తూరు, అనకాపల్లి, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో 75 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. అల్లూరి సీతారామరాజు, అనంతపురం, పోలవరం జిల్లాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను కలిపి సగటున 70.72 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

ఢిల్లీలో గాలి కాదు.. విషం!

మొదటి పేజీ తరువాయి



ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా చూడాలని గతంలో ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేదని కోర్టు దృష్టికి వచ్చింది. డీజిల్ రిక్షాలను దశలవారీగా తొలగిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది.

పంట వ్యర్థాల దహనంపై సూచనలు

ఢిల్లీలో నవంబర్ 5న నమోదైన కాలుష్యంలో పంట వ్యర్థాల దహనం వాటా 14 శాతంగా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. రైతులకు పంట వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. వాటిని కొనుగోలు చేసే ధర ముందుగానే ప్రకటించాలని, ఖరీదైన యంత్రాలను వ్యక్తిగత రైతులకు కాకుండా గ్రామ పంచాయతీలకు అందించాలని అభిప్రాయపడింది. ఈ ఏడాది పంట వ్యర్థాల దహనం ఘటనలు తగ్గాయని కేంద్రం తెలిపింది.

పేదలపై కాలుష్య ప్రభావం

దీపావళి సమయంలో కాలుష్యం పెరగడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అమికస్ క్యూరీ తెలిపారు. దీనిపై స్పందించిన సీజేఐ.. పండుగలు పేదలకు ఉపాధి కల్పించే ముఖ్యమైన సమయమని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ చర్యలు అన్ని వర్గాలపై సమానంగా ప్రభావం చూపేలా ఉండాలని సూచించారు.

మూలాలను పరిష్కరించాలి

ఢిల్లీలో ఏక్యూఐ 400 స్థాయికి చేరడం ఆందోళన కలిగిస్తోందని సీజేఐ వ్యాఖ్యానించారు. కాలుష్యాన్ని తాత్కాలికంగా నియంత్రించడం కాకుండా, వాహనాల కాలుష్యం, పంట వ్యర్థాల దహనం, ప్రజా రవాణా లోపాలు వంటి అసలు కారణాలను పరిష్కరించాలని కేంద్రానికి సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని స్పష్టం చేశారు.

పెట్టుబడుల వేటలో చంద్రబాబు.. ఏపీకి భారీ పరిశ్రమలు!

మొదటి పేజీ తరువాయి

విశాఖ పెట్టుబడుల సదస్సును విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకురావడంపై సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడి ప్రతిపాదనలను సమావేశంలో సమీక్షించారు చంద్రబాబు.. కొత్త పరిశ్రమలకు అనుమతులు, భూకేటాయింపులు, ప్రభుత్వపరమైన అనుమతుల ప్రక్రియపై చర్చించారు. ఇప్పటికే ఆమోదం పొందిన పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిని కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. పెట్టుబడుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఇక, భవిష్యత్తులో భారీ ఉపాధి అవకాశాలను కల్పించే సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ రంగాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక వసతుల కల్పనపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా అన్ని ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.మరోవైపు, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. పోర్టులు, రవాణా వ్యవస్థలు, సరకు రవాణా కేంద్రాల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించడం ద్వారా పారిశ్రామిక రంగానికి మరింత ఊతమివ్వాలని చర్చించారు. పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు దారితీయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో అనవసర జాప్యాన్ని నివారించాలని, నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడిదారులకు వేగంగా సేవలు అందించడంతో పాటు ఇప్పటికే ఆమోదం పొందిన ప్రాజెక్టులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మొత్తంగా ఈ నెల 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పరిశ్రమల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనకు ఈ సదస్సును కీలక వేదికగా మార్చాలని యోచిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ఇది అతివృష్టి కాదు.. రేవంత్ వృష్టి!

న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన అనాలోచిత కరువు అని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఇది అతివృష్టి, అనావృష్టి కాదని.. కేవలం 'రేవంత్ వృష్టి' మాత్రమేనని అభివర్ణించారు. నదుల్లో కావాల్సినంత నీటి లభ్యత ఉన్నప్పటికీ, పంపులు నడిపి నీళ్లను ఎత్తిపోసే చేతగానితనాన్ని ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తోందని ధ్వజమెత్తారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆధారాలతో సహా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు.

దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలతో సరిపెట్టిందని హరీష్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకు వదిలేస్తుంటే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ నీటిని ఒడిసి పట్టుకున్నారని పేర్కొన్నారు. శ్రీశైలంలో సరిపడా నీళ్లు ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడంలో ప్రభుత్వం విఫలమైందని, మరోవైపు చంద్రబాబు నాయుడు ఏకంగా 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు నీటిని తరలించుకుపోయారని గుర్తుచేశారు.

గ్లోబల్ వార్మింగ్, 'ఎల్ నినో' ప్రభావం వస్తుందని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో పంటల బీమా గురించి గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చాక దానిని అమలు చేయడం మరచిపోయారని.. ఇవాళ పంటల బీమా ఉండి ఉంటే రైతులకు కొంతైనా నష్టపరిహారం అందేదని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల్లో తక్షణ కరువు సాయం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున రైతులకు అందిస్తున్నారని ఉదహరించారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతుంటే, కనీసం క్యాబినెట్ భేటీలో కూడా దీనిపై చర్చించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నేడు తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోయి కరువు పరిస్థితులు దాపురించాయని స్పష్టం చేశారు.

కుటుంబానికి బీమా.. ఇంటింటికీ భరోసా!

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభమవుతుందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరిస్తాయన్నారు. తహశీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాటిని స్వీకరిస్తారని తెలిపారు. అంతేకాదు ఈ నెల 19న సిద్దిపేట వేదికపై నుంచి ఇందిరమ్మ చీరలు రెండో విడత పంపిణీని ప్రారంభిస్తామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా దీపావళి రోజున మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో పర్యటిస్తారు.. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈనెల 9న కొడంగల్‌లో భారీ రైతు బహిరంగ సభతో పాటుగా కొడంగల్‌లో మెగా రైతు మేళా, పారిశ్రామిక ఎక్స్‌పో నిర్వహిస్తారు. దీపావళి పండగరోజున నిర్వహించే సీఎం నుంచి సర్పంచ్ వరకు వారి పరిధిలో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో భాగంగా ఒక ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలని నిర్ణయం తీసుకున్నారు.

మరోవైపు రాష్ట్రంలో కరవు పరిస్థితులపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలో ప్రత్యేకంగ అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఎల్‌నినో కారణంగా ఏర్పడిన కరవు.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు, రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. కేంద్ర సాయం.. తదితర అంశాలపై అసెంబ్లీలో చర్చించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ఇటు ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్-2026 నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ధైర్య బాలికకు ఆనంద్ మహీంద్రా అండ!



న్యూస్ డెస్క్, 06 నవంబర్ (తెలుగు గళం): రాప్తాడు ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తనను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో గోపిక అనే 10వ తరగతి విద్యార్థినిని వరుసకు బాబాయ్ అయ్యే హేమంత్ ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. నిందితుడు ఆమె చదువుతున్న స్కూల్‌లోకే చొరబడి ఈ దారుణానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం బాలిక బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, హేమంత్‌ను పట్టుకునే క్రమంలో పోలీసులు అతడిపై కాల్పులు జరిపారు. కాలిలో బుల్లెట్లు దిగడంతో కుడికాలును తొలగించారు. నిందితుడు దాడి చేస్తుండగా గోపిక పక్కనే ఉన్న మరో బాలిక ధైర్యంతో అడ్డుపడటం వల్లే ప్రాణాలతో బయటపడగలిగింది. నిందితుడు రంపంతో దాడి చేస్తున్నా అతడిని అడ్డుకుంది.

ఈ క్రమంలో ఆ బాలిక సైతం గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే ఆ బాలిక కుటుంబం పేదరికంతో కొట్టుమిట్టాడుతుండగా ఆ విషయాన్ని ఓ నెటిజన్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. బాలిక కుటుంబం పేదరికంతో ఇబ్బందిపడుతోందని, ఇల్లు కూలిపోయే స్థితిలో ఉందని తెలిపారు. ఆమెకు సాయం చేయాలని కోరారు. నెటిజన్ పోస్టుపై స్పందించిన వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ఆమె కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలిక చదువుకు సాయం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. తన ప్రాణానికి ముప్పు ఉన్నా స్నేహితురాలిని కాపాడేందుకు ఆమె ప్రయత్నించిందన్నారు.

అడవుల రక్షణకు ప్రత్యేక కార్యాచరణ.. వన్యప్రాణుల వేటగాళ్లపై కఠిన చర్యలు!

- ములుగు ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు
- గుత్తికోయలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి
- అటవీ శాఖ, పోలీసు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి: జయేశ్ రంజన్





తెలుగు గళం ములుగు జిల్లా। నవంబర్ 06:

ములుగు జిల్లాలోని అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అధికారులను ఆదేశించారు. వన్యప్రాణుల వేట, అటవీ అగ్ని ప్రమాదాల నివారణకు జిల్లా యంత్రాంగం, పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో సంయుక్త కార్యాచరణ రూపొందించాలని సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాలతో కలిసి తాడ్వాయి అటవీ ప్రాంతం, ఏటూరునాగారం అభయారణ్యం, జలగలంచ దుర్గం గుట్ట, కొండాయి ఫారెస్ట్ వాచ్ టవర్, గుత్తికోయల నివాస ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల వేట చట్టవిరుద్ధమని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇటీవల అడవి దున్నను వేటాడిన ఘటనపై ప్రస్తావిస్తూ, వేట వెనుక ఉన్న కారణాలను పరిశీలించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గుత్తికోయల నివాస ప్రాంతాలను సందర్శించి వారి జీవన పరిస్థితులను తెలుసుకున్నామని, అడవులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించినట్లు తెలిపారు. అటవీ సంపదను కాపాడుతూనే అభయారణ్యాన్ని అభివృద్ధి చేయడం, ములుగు జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ అవసరమని తెలిపారు. వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, అటవీ జీవవైవిధ్యం, అధిక ఉష్ణోగ్రతల్లో పనిచేసే కార్మికులపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ, ఏడాది, ఐదేళ్ల ప్రణాళికలు రూపొందించనున్నట్లు వెల్లడించారు. ములుగు జిల్లా అభివృద్ధి, అటవీ సంరక్షణకు అవసరమైన సమగ్ర ప్రణాళికను రూపొందించి రాష్ట్ర మంత్రి సీతక్కతో చర్చిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అటవీ శాఖ అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కటాపూర్‌లో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం

- పదో తరగతిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం.. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల తోడ్పాటు కీలకం: ఎంఈఓ గడ్డి శ్రీనివాస్
- విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలి
- పరీక్షలకు నాలుగు నెలలు ఎంతో కీలకం.. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి





తెలుగు గళం తాడ్వాయి, నవంబర్ 06:

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. కటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ముందు ఉన్న నాలుగు నెలలు అత్యంత కీలకమని, తల్లిదండ్రులు పిల్లలకు ఇంటి పనుల బాధ్యతలు తగ్గించి చదువుకు తగిన సమయం కేటాయించేలా చూడాలని సూచించారు. ప్రతిరోజూ వారి చదువును పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని కోరారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో వందశాతం ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు పులి భాగ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు సక్రూ, సమయ్య, జీవన్ లాల్, పాపారావు, రాజేష్, జైపాల్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట -- మంత్రి సీతక్క

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సిమెంట్.. బస్తా రూ.230 నుంచి రూ.250కే
- ఈ నెల 8 నుంచి అర్హులకు నూతన పింఛన్లు
- వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- నారాయణగిరిపల్లెలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం..
- రామాంజపురంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభించిన మంత్రి సీతక్క







తెలుగు గళం వెంకటాపూర్, నవంబర్ 6:

గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం నారాయణగిరిపల్లెలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం రామాంజపురంలో రూ.135 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలను, రూ.150 లక్షలతో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. అనంతరం వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో 11,863 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేదలకు భారం కాకుండా బహిరంగ మార్కెట్‌లో రూ.300 నుంచి రూ.350 వరకు ఉన్న సిమెంట్ బస్తాను లబ్ధిదారులకు రూ.230 నుంచి రూ.250కే అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా సుమారు నాలుగున్నర లక్షల మందికి ఈ నెల 8వ తేదీ నుంచి నూతన పింఛన్లు అందించే కార్యక్రమం ప్రారంభం కానుందని వెల్లడించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల భవనాలు, పాఠశాల ప్రహరీలు, గ్రంథాలయాలు, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నారాయణగిరిపల్లెలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ఆదర్శ గ్రామంగా ఎంపికైతే రూ.కోటి నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



తెలుగు గళం న్యూస్
భూపాలపల్లి మొగుళ్లపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి,కొరికిశాల గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ శుక్రవారం పరామర్శించారు.పర్లపల్లి సర్పంచ్ జోరుక సదయ్య తల్లి లచ్చవ్వ మృతి చెందగా, ఆమె అంతిమయాత్రలో పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఆనంతరం, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొరికిశాల మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జశ్వంత్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.ఈ ప్రమాదంపై తండ్రి రాములు అనుమానాలు వ్యక్తం చేస్తూ టీఆర్‌పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లాలని కోరగా.. రవి పటేల్ స్పందిస్తూ త్వరలోనే మల్లన్నతో సమావేశం ఏర్పాటు చేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాధు మల్లన్న, నరేష్, పుట్ట మొగిలి, నరేందర్, వెంకటేష్, సతీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థుల కోసం బెంచీల బహుకరణ

దాత గాదె రాంబాబు, (కార్గిల్ రాంబాబు)



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా.

గాదే రాంబాబు రెడ్డి తను చదివిన రాంపురం పాఠశాల కోసం 10 డ్యూయల్ డిస్క్ బెంచీలు రాంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే సంకల్పంతో పాఠశాలకు బెంచీల బహుకరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాలను గుర్తించి దాతలు అందించిన బహుకరణ పట్ల ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.
విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీరాలాల్,రాంపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శశిధర్,పాఠశాల ఉపాధ్యాయులు గుర్రం వెంకన్న గౌడ్,రాజేశ్వరి,క్రాంతి,శ్రీధర్,గణేష్,బందు పరశురాములు తదితరులు పాల్గొన్నారు

ఆరు గ్యారెంటీల అమలుపై గాంధేయ మార్గంలో నిరసన ధర్నా



తెలుగు గళం న్యూస్ జనగామ పాలకుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధేయ మార్గంలో నిరసన ధర్నా చేపట్టారు. జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్ ఈ ధర్నాను ప్రారంభించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని నాయకులు ఈ సందర్భంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పసునూరి నవీన్, బొబ్బల అశోక్ రెడ్డి, కమ్మగాని విజయ నాగన్న, జిల్లా నాయకుడు బానోత్ మహేందర్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ మండల నాయకుడు లకవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ క్రాకర్స్ మాత్రమే అమ్మాలి

నిబంధనలు మీరితే బాణాసంచా షాపులు సీజ్!

తెలుగు గళం న్యూస్ జనగామ పాలకుర్తి

దీపావళి పండుగ వేళ బాణాసంచా విక్రయాలపై పోలీస్, అగ్నిమాపక శాఖలు కఠిన మార్గదర్శకాలను జారీ చేశాయి.ముందస్తు అనుమతులు లేకుండా తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు షాపులను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు.బాణాసంచా దుకాణం ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ మరియు స్థానిక మున్సిపాలిటీ లేదా పంచాయతీ విభాగాల నుంచి ఎన్‌వోసీ అనుమతులు పొందాల్సి ఉంటుంది. ప్రైవేట్ స్థలంలో షాపు పెడితే సదరు స్థల యజమాని అనుమతి పత్రం అవసరం.దరఖాస్తుదారులు ఆధార్ లేదా పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, స్థల యాజమాన్య పత్రాలు లేదా లీజ్ అగ్రిమెంట్, సైట్ ప్లాన్ బ్లూప్రింట్, ప్రభుత్వ చలాన్ రశీదులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేవలం పర్యావరణహిత 'గ్రీన్ క్రాకర్స్' మాత్రమే విక్రయించాలని, బేరియం లవణాలు ఉన్న పటాకులు లేదా లడాలు అమ్మడం పూర్తిగా నిషేధమని అధికారులు స్పష్టం చేశారు.అగ్నిప్రమాదాల నివారణకు దుకాణాల మధ్య కనీసం 3 మీటర్ల దూరం ఉండాలని,అలాగే పాఠశాలలు,ఆసుపత్రులు, నివాస ప్రాంతాలకు కనీసం 50 మీటర్ల దూరంలో దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి షాపు వద్ద తప్పనిసరిగా ఫైర్ ఎక్స్‌టింగిషర్లు, నీటి బారెల్స్, ఇసుక బకెట్లను సిద్ధంగా ఉంచాలని, పరిసరాల్లో ధూమపానం పూర్తిగా నిషేధించడంతో పాటు 18 ఏళ్ల లోపు మైనర్లను పనిలో పెట్టుకోకూడదని హెచ్చరించారు.వ్యాపారులు ముందస్తుగానే అనుమతులు పొంది, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

రూ.30 లక్షలతో మసీద్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని పీరీల మసీద్ నూతన భవన నిర్మాణానికి రూ.30 లక్షల అంచనా వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలంతా మత సామరస్యంతో,సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మసీద్ నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,మసీద్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాశవేణి రవీందర్ మృతి జర్నలిజం రంగానికి తీరని లోటు: వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ (తెలుగు గళం) నవంబర్ 6:

అక్కన్నపేట మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన టీజీ 24 న్యూస్ ఛానల్ రిపోర్టర్, జర్నలిస్ట్ కాశవేణి రవీందర్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో అంకితభావంతో పనిచేసిన రవీందర్ చిన్న వయసులోనే మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన మరణం జర్నలిజం రంగానికి, గొల్లగుంట గ్రామ ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు.ఈ విషాద సమయంలో రవీందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

ఉచిత లింకుల వలలో పడకండి

:రేగొండ ఎస్సై డి.సుధాకర్



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ

సామాజిక మాధ్యమాల్లో వచ్చే నకిలీ,ఉచిత ఆఫర్ల లింకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగొండ ఎస్సై డి.సుధాకర్ హెచ్చరించారు.ఉచిత రీఛార్జ్, ప్రభుత్వ పథకాల నగదు, లాటరీ లేదా బోనస్ పేరిట వాట్సాప్ గ్రూపుల్లో గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులు పూర్తిగా సైబర్ మోసాలని ఆయన స్పష్టం చేశారు.అలాంటి అనుమానాస్పద లింకులను క్లిక్ చేస్తే మొబైల్ డేటా హ్యాక్ కావడమే కాకుండా,ఓటీపీ లేదా బ్యాంక్ ఖాతా వివరాలు సేకరించి క్షణాల్లో డబ్బులు కాజేస్తారని తెలిపారు. ముఖ్యంగా .buzz, .xyz, .top వంటి డొమైన్లతో వచ్చే అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని, నిజం నిర్ధారించుకోకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు.బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని,అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేసుకోవాలని పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్సై కోరారు.

ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిన జిఒ 25ను సవరించాలి

ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలి
టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్





సత్తుపల్లి/వేంసూరు,నవంబర్06 తెలుగుగళం న్యూస్

ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిన జిఒ 25 ను సవరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ప్రధానోపాధ్యాయులపై యాప్ ల భారాన్ని తొలగించాలని, బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోనీ వేంసూరులో గుత్తా.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ 13వ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యాశాఖలో పర్యవేక్షణ అధికారుల కొరతను తీర్చాలని, అన్ని జిల్లాలకు, మండలాలకు విద్యాధికారుల పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని, సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించి ఉన్నత స్థాయి పోస్టుల పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.తక్షణమే పిఆర్సీ నివేదికను తెప్పించుకుని 1.07.2023 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలుపై ఈ నెలలో నిర్ణయం తీసుకోనిపక్షంలో మరోసారి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిఒ 317 బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం మర్చిపోయిందని, తాత్కాలిక ఉపశమనంగా ఇచ్చిన జిఒ 190 అమలు చేయడం లేదని విమర్శించారు.317 బాధితులందరికీ వెంటనే న్యాయం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం సిపిఎస్ రద్దు చేయాలని, మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలును అమలు చేయాలని. మోడల్ స్కూళ్లను ప్రభుత్వం పూర్తిగా తమ ఆధ్వర్యంలోకి తీసుకుని 010 పద్దు కింద ఉపాధ్యాయులందరికీ వేతనాలు అందించాలన్నారు. 317 జీవోను మోడల్ స్కూల్లో అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. 2009 విద్యా హక్కు చట్టం అమలు కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరించి పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్ నమోదు వేగవంతం చేయాలని, ప్రొగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ తరపున ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని బల పరుస్తున్నామని ,వారి గెలుపు కొరకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ముందుగా సీనియర్ నాయకులు సత్యావతి మహాసభల పతాకావిష్కరణ చేశారు.అనంతరం అమరులకు నివాళులర్పించారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శులు నిర్మలాకుమారి, ఉమామహేశ్వరరెడ్డి, వి.వి.రామారావు, ఈశ్వరాచారి, మురళీమోహన్, కెవి, సత్యావతి, సూరయ్య, శ్రీనివాసరావు, రాఘవులు, దీన్ దయాల్, యాకూబ్ అలీ, రాధాకృష్ణ, మారేశ్వరరావు, భాస్కర్, రామశేషు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీల్లో రేగొండ విద్యార్థినుల ప్రతిభ :రాష్ట్ర స్థాయికి ఎంపిక



తెలుగు గళం న్యూస్
భూపాలపల్లి రేగొండ

70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని దేశాయిపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు.రేగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వై. అంజలి (అండర్-14 విభాగం), ఎం. గౌతమి (అండర్-17 విభాగం) ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయికి అర్హత సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఈ విద్యార్థినులను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీహెచ్.రఘు, రేగొండ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం,పీడీ విజిత ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ,విద్యార్థినులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయురాలిని,పాఠశాల సిబ్బందిని డీవైఎస్ఓ కొనియాడారు.

చెంచుపల్లికి 20 ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని చెంచుపల్లి గ్రామానికి చెందిన 20 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి.తమకు ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు,లబ్ధిదారులు శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంజూరైన ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని,అవసరమైతే తానే స్వయంగా ముందుండి ఇళ్లను నిర్మించి ఇస్తానని భరోసా ఇచ్చారు.పేదల సొంతింటి కలను నెరవేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో లబ్ధిదారుల్లో మరింత ఆనందం వ్యక్తమైంది.

విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన ఓరుగల్లు వన్యప్రాణి సంరక్షణ సంస్థ

భీమారంలోని స్కిల్ స్టోర్క్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

హనుమకొండ నవంబర్ 06 (తెలుగు గళం)

ఓరుగల్లు వన్యప్రాణి సంరక్షణ సంస్థ (ఓడబ్ల్యూఎల్ఎస్) తెలంగాణ ఆధ్వర్యంలో హనుమకొండలోని భీమారంలో ఉన్న స్కిల్ స్టోర్క్ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దృశ్యమాధ్యమ ప్రదర్శన ద్వారా మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, నీటి వనరుల పొదుపు, నేల సంరక్షణ, ప్లాస్టిక్ రహిత పర్యావరణం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆకర్షణీయమైన చిత్రాల ద్వారా పర్యావరణానికి ఎదురవుతున్న ముప్పులను వివరించారు.అడవుల నరికివేత, జీవవైవిధ్యం తగ్గిపోవడం, వన్యప్రాణుల ఆవాసాల ధ్వంసం, నీటి కొరత, ప్లాస్టిక్ కాలుష్యం వంటి సమస్యలను వివరిస్తూ ప్రకృతిలో ప్రతి జీవికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వన్యప్రాణి సంరక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇందారం నాగేశ్వర్ రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్నతనం నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణ పరిరక్షకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ విద్యకు ప్రాధాన్యతనిస్తున్న పాఠశాల యాజమాన్యం



విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రకృతి, అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సంస్థ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సీనియర్ సమన్వయకర్త చంద్ర ప్రకాష్, కళాశాల విద్యా విభాగాధిపతి కల్నల్ ప్రశాంత్ పవార్, ప్రాథమిక విద్యా సమన్వయకర్త విశీ జయంత్, గణిత ఉపాధ్యాయురాలు చైతన్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, జీవరాశుల పట్ల దయ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం, నీటిని పొదుపు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పక్షులు, జంతువులు, అడవులను కాపాడటంలో భాగస్వామి కావాలని సూచించారు."ఈరోజు పిల్లలకు ప్రకృతి విలువను నేర్పితేనే రేపటి తరాలు ప్రకృతిని కాపాడగలవు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షకుడిగా ఎదగాలి" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల తోడ్పాటు కీలకం

కందుకూరులో రైతులకు రుణాల పంపిణీ
పాల్గొన్న మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి దయానంద్





సత్తుపల్లి/వేంసూరు, నవంబర్ 6(తెలుగుగళం) న్యూస్: రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు కీలకంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక చేయూత అందించడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధిలో సహకార బ్యాంకులు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఖమ్మంజిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో వేంసూరు మండలం కందుకూరులో కందుకూరు, మర్లపాడు, అడసార్లపాడు బ్యాంకు శాఖల పరిధిలోని రైతులకు రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు రుణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడంలో సహకార బ్యాంకులు ముందుండాలని సూచించారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించడం వల్ల వ్యవసాయ పనులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అన్నారు. రైతుల ఆర్థిక పురోగతికి సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బ్యాంకు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఐక్యతకు ఎంసీపీఐ(యు) సిద్ధం

-- ఇతర పార్టీలు ముందుకు రావాలి!

విభజనలకు స్వస్తి పలికి ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దాం : మాలోతు సాగర్

భారత కమ్యూనిస్టు ఉద్యమం నేడు అనేక విభజనలు, సైద్ధాంతిక విభేదాలు, పరస్పర దూరంతో బలహీనపడుతోందని, ఈ పరిస్థితిని అధిగమించి కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు సాగర్ పేర్కొన్నారు.కార్మికవర్గ హక్కులు, రైతాంగ సమస్యలు, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాడే కమ్యూనిస్టు శక్తులు ఐక్యంగా పనిచేసినప్పుడే బలమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించగలవని ఆయన అభిప్రాయపడ్డారు.భారత కమ్యూనిస్టు ఉద్యమానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వంటి చారిత్రక పోరాటాలు దేశ ప్రజలకు స్ఫూర్తినిచ్చాయని గుర్తుచేశారు. అయితే 1964లో సీపీఐ, సీపీఎం మధ్య జరిగిన విభజనతో పాటు అనంతర కాలంలో ఏర్పడిన అనేక రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు ఆటంకంగా మారాయని పేర్కొన్నారు. గత విభజనలను సమర్థించుకుంటూ కాలం గడపకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకొని భవిష్యత్తులో ఐక్యతకు మార్గం సుగమం చేయాలని పిలుపునిచ్చారు.ఎంసీపీఐ(యు)లోని 'యు' అంటే యూనిటీ (ఐక్యత) అని, కమ్యూనిస్టు పార్టీల ఐక్యత తమ పార్టీ ప్రధాన రాజకీయ ఆకాంక్షల్లో ఒకటని మాలోతు సాగర్ తెలిపారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్)లోని వివిధ విప్లవ కమ్యూనిస్టు శక్తులు, ఇతర మార్క్సిస్టు సంస్థలు ఐక్యతపై బహిరంగ చర్చలకు ముందుకు రావాలని కోరారు. ఐక్యత అవసరమని అంగీకరిస్తున్న పార్టీలు ఆచరణలో దానికి ఎందుకు చొరవ చూపడం లేదనే అంశంపై రాజకీయ, సైద్ధాంతిక చర్చ జరగాలని అన్నారు.ఐక్యత అంటే భిన్నాభిప్రాయాలను పూర్తిగా వదులుకోవడం కాదని, ప్రజాస్వామ్య చర్చలు, పరస్పర గౌరవం, సమిష్టి నిర్ణయాల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడమేనని వివరించారు. ఏ ఒక్క పార్టీ ఆధిపత్యం లేకుండా సమిష్టి నాయకత్వం, కేంద్రీకృత ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంతో ఐక్య కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.భారత సమాజంలో వర్గ దోపిడీతో పాటు కుల వివక్ష కూడా బలంగా కొనసాగుతోందని, అందువల్ల వర్గ పోరాటంతోపాటు కుల నిర్మూలన పోరాటానికి కూడా కమ్యూనిస్టు ఉద్యమం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, దళితులకు భూమి, ఆదివాసీలకు హక్కులు, మహిళలకు సమానత్వం, కార్మికులు, రైతులకు ఆర్థిక భద్రత వంటి అంశాలను ఉమ్మడి కార్యాచరణలో చేర్చాలని పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, కార్మిక హక్కులపై దాడులు, విద్యా వైద్య రంగాల్లో అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీలు విడివిడిగా కాకుండా ఉమ్మడిగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.గతంలో మహాజన ఫ్రంట్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వంటి ఐక్య ప్రయత్నాల అనుభవాలను సమీక్షించి, వాటిలోని లోపాలను సరిదిద్దుకుంటూ మరింత సమర్థవంతమైన ఐక్య కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు.అన్ని పార్టీల తక్షణ విలీనం సాధ్యం కాకపోయినా దశలవారీగా ఐక్యత దిశగా ముందుకు సాగవచ్చని తెలిపారు.మొదట బహిరంగ చర్చలు నిర్వహించడం, ఉమ్మడి కనీస రాజకీయ కార్యక్రమాన్ని రూపొందించడం, కార్మిక, రైతు, సామాజిక న్యాయ సమస్యలపై ఐక్య పోరాటాలు చేపట్టడం, అనంతరం సిద్ధాంతపరమైన, సంస్థాగత విభేదాలను పరిష్కరించుకొని సమైక్య కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిపాదించారు.ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలకు అధికారికంగా ఐక్యతా చర్చల ఆహ్వానం పంపాలని, జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు ఐక్యతా సదస్సు నిర్వహించాలని ఎంసీపీఐ(యు) తరపున ఆయన సూచించారు.ఐక్యత అనేది పదవుల కోసం కాదు.. వ్యక్తుల కోసం కాదు.. ప్రజల కోసం, కార్మికవర్గం కోసం, రైతాంగం కోసం, అణగారిన వర్గాల విముక్తి కోసం కావాలి.విభజనలతో బలహీనపడిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యతతో బలోపేతం చేయాల్సిన చారిత్రక బాధ్యత ప్రతి కమ్యూనిస్టు పార్టీపై ఉందని, ఇతర పార్టీలు ఇప్పటికైనా ముందుకు వచ్చి చర్చలకు సిద్ధపడాలని మాలోతు సాగర్ విజ్ఞప్తి చేశారు.

వ్యాసకర్త: మాలోతు సాగర్
ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు



లక్డీకాపూల్ జంక్షన్‌లో వన్‌వే?..



హైదరాబాద్: కేబీఆర్ పార్క్ వద్ద వన్‌వే విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో నగరంలోని మరో కీలక ప్రాంతంలోనూ వన్‌వే అమలుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కసరత్తు చేస్తున్నారు. నిత్యం వాహనాల రద్దీతో ఇబ్బందులు ఎదురయ్యే లక్డీకాపూల్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు కొత్త వన్‌వే విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ ఇతర అధికారులతో కలిసి బైక్‌పై క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ద్వారకా హోటల్, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, ఓల్డ్ కంట్రోల్ రూమ్ జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించి ప్రతిపాదిత వన్‌వే మార్గాలపై సూచనలు చేశారు. ఓల్డ్ కంట్రోల్ రూమ్, రవీంద్రభారతి, ఇక్బాల్ మినార్, సచివాలయం జంక్షన్ల మధ్య వాహనాల రాకపోకలను మళ్లించేలా మూడు కీలక మార్గాలను ప్రతిపాదించారు. దీనిపై జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి తొలుత ప్రయోగాత్మకంగా వన్‌వే విధానాన్ని అమలు చేయనున్నారు. మరోవైపు కేబీఆర్ పార్క్ వద్ద ఇప్పటికే అమల్లో ఉన్న వన్‌వే మార్గాన్ని పరిశీలించిన సీపీ.. పెరుగుతున్న రద్దీని నియంత్రించేందుకు అదనంగా మరో ట్రాఫిక్ లేన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు అడ్డంకిగా ఉన్న భూగర్భ పైపులైన్లు, విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేబీఆర్ పార్క్ వద్ద ట్రాఫిక్ నిర్వహణలో వచ్చిన ఫలితాల నేపథ్యంలో నగరంలోని ఇతర రద్దీ ప్రాంతాల్లోనూ అవసరాన్ని బట్టి వన్‌వే విధానాన్ని విస్తరించేందుకు పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

Printed and Published by BARISHETTI SRIKANTH on be half Of Telugu galam
H.No: H.NO: 8-2-293/82/BJR/127, BJR NAGAR, FILM NAGAR, GREATER HYDERABAD(M.CORP), PO:JUBILEE HILLS, HYDERABAD, TELANGANA - 500033.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.